# గజేంద్రమోక్షము

ధరణి ఇంద్రద్యుమ్ను డను పేరి మహారాజు - ఒనరొప్ప ద్రమిళ దేశాధీశుడూ
పరగసమ్మతిలీలకూడి భారతకేళి - పరగ తన పణతితో కూడుండగా

వరసతుల విడచితను వెలయు రాజ్యమంత - వనరొప్ప మంత్రుల కప్పగించి
దురితములు తొలగించి పోతిజేరు మదితోను - తన్ను దామఱచి సుజ్ఞానుడగుచు

ఆ రాజు మదిలోను ఆనందమునపొంగి - అరిగింది అరిగెనట దూరమ్మునా
మేరుదరి జేరియా సారమది యెట్టిదో - దూరమ్ము పొడగాంచి పరమేశుడూ

చారుతరమైనట్టి చిగురాకులు పువ్వులు - దారుకావన కనకగిరి దాపున
చేరి యాదరికింద నిలచి చిత్తామందు - కోరి పురుషోత్తముని కొలువదలచి

చలమూరనుదుట తిరుమణి జాటికురుమేను - కలయనామమ్ములే కడుదీర్చిరి
కుచిచిలుక కుచిపాత్ర మునితన్ను సేవింప - తులసి వనమాలికలు నెలతలమిరి

ఆదినారాయణుని చిత్తాన తలచుకుని - కరమున నాసిక కలియబట్టి
మనసులో పరముడగు హరి తలచి మదిలోను - తన్ను తామరచి సుజ్ఞానుడవుటా

పరగగా నారాజు సన్నుతులు యెట్టివో - పరమేశ్వరుడు నట్టి అవసరమున
చనుదెంచె అగస్త్యముని - అక్కడున్నట్టి శిష్యులెల్లా గొలువగా

ధారుణీశుడు ఎదురు రాకపోయెనని - తనలోను కోపించి తపసివరుడు
తోచికోపామంత - కుంజరము గమ్మనె కువలయేశు

అంత యామోహములు విడచి తన మదిలోను - గజరూపు చేకొనెను గంభీరుడూ
మనసులోపున్న తన శాపమెన్నడుతీరు - చెప్పవే మునినాథ అని పలికెను

పాలక విష్ణుదేవు రక్షణచేత - నీ శాప పరిహారమని పలికెను
అని చెప్పి మునిపోయె నంతట గజరాజు - తిరుగాడుచుండి దిక్కులు మెల్లగ

వడివడక కడిమిచే మదనుజడి అధికమై - కదిసి యింద్రియములు అణచుకొనక
మెల్లగా వచ్చి తనవెల్ల యేనుగుకొండ - అతి విస్తరమనుచు అలవిపొగడా

వడివడిక దంతావళము అన్ని వైపులా - పెంటియేనుగుల గూడి ప్రేమమీర
కొడుకులను పిలుచుకొని అతివేగిరమ్మునా - వేడుకలతోటి భరియించుచుండె

అంత వేసంగితో ఆవనములోపలా - నదులు బావులు చెరువు లన్ని నడిచి
అంత కంతకిచేత అతికరువు లందదక - అడుగు మోపగరాక ధరణిమీద

అంత దప్పిగొనీ డస్సికొనిరాజు తన - తనువునకు ఉదకాలు ఎటగానకా
అంత దవ్వున ఉన్న ఎండమావులు చూచి - కోరి వుదకములంచు భ్రమలుపడెను

వెనక చూడకరండి వేగమే వుదకములు - కలవనుచు తన ప్రజల కలియపిలచి
చలముతో రాళ్ళురప్పలు దీసి తరువులు - తొండమున పెరికి దారులు చేయుచూ

వెనక చూడకరండి వేగమే వుదకములు - కలవనుచు తన ప్రజల కలియపిలచి
పుణికి యా పొదలన్ని పెరికివేయుచు తాను - చలమార చంగల్వకొలనుజొచ్చె

కోనల వెలపల వున్న కోరి తన దైవాల - మడుగు డాయగవచ్చె మదగజములు
మడుగునూతాగాంచి కొనలలో వురికెను - పలికెనే కొండశిలవెల్ల పగలా

నీళ్లలో వున్నట్టి కమలములు తీసుకొని - తొండముల మీదికే ఎత్తిపట్టె
అంతట గజరాజు ఆలిబిడ్డలుగూడి - నీళ్లు త్రాగుచు వుండె ప్రేమమీర

వులికిపడి మొసలి తన పట్టినా కోపాన - చెట్టుగల తొండములు అట్టెబట్టె
చెట్టు చుట్టు తానుతోకూడి ఆ మకరి - కదలకా చేసేనూ దంతిశ్రేష్ఠూ

ఈ కొలనిలోనుండె గంధర్వు డొకముని - స్నానమొనరింపగా వచ్చినపుడు
నాగాంగనలు కొలువగా క్రీడలాడుతు - వారిచేతనె గంధర్వుడోడె

సతుల చూచిన పురుషు డతిగర్వమునపొంగి - తన్నెరగడీమాయ తపసి అనుచు
తనలోను మదమున తెలియనేరక మకరి - పని సేయతలచి యంగనలతోను

ఓ కోమలాంగనా మణులార చూడుడని - మునిలాగె మునిగి తా శాపమిడెను
ప్రాకటంబుగ తన్నుపట్టిన కోపాన - మొసలి గమ్మని పలికెను

అట్టి భీషణుడుండెనమ్మ యా జలధిని - పాలించుచూ వుండె కడుబలముతో
కట్టెల్లనై వున్న కనుల కోపమ్మున - పట్టెను కరిరాజు పాదములను

అంతటా గజరాజు ఆలిబిడ్డలుగూడి - గజరాజును ఎట్టువిడుతుమనుచు
మేరు తన గిరిరాజు వేరు కదలగదీసి - మకరి తన కరి దివ్యయమరి వేట

పెక్కుతరువులు ఫలములను తెచ్చి మీరెపుడు - పెట్టితిరి మాకింత ప్రేమమీర
నారాయణుని దివ్యనామమే గతియనుచు - పాయ నేనుగు మొఱ్ఱబెట్టసాగ

ఇక్కడా మీవంటి పతినిబాసి నేము - ఎక్కడికిపోదుమో ఏమిగతియో
వళ్ళంటవచ్చినా వనితలా సుఖములు పొమ్మన్నపోవు సుఖదుఃఖములు

ఈకోలనులోనుంచి ఈకనకకోనలలో - వుండగల ఘాతములు అణమకోరయు
బ్రహ్మాండమును కాచు పరమాత్మునీదలచి - అందందు మొఱబెట్టి కుయ్యసాగె

మత్స్యమై జలధిలో జొచ్చి సోమకుద్రుంచి - తెచ్చి చదువులు బ్రహ్మకిచ్చినాడు
అచ్యుతా మీమీద చిత్తమ్ము నిలిపితిని - మత్స్యావతార మము కరుణించరే

సురులు అసురులు అమృతము చిలకగా - కుధరమూ కిందికి క్రుంగగాను
మిమ్ములను వేడగా మూపునను ఎత్తుకొను - కూర్మావతార మముకరుణించరే

ధరణియంతాబట్టి చాపగాజుట్టితా - క్రూరుడా పాతాళమున జొచ్చినా
పసగొన్న దానవుని వనధిలో పోరిగొన్న - వరహావతార మము కరుణించరే

కలడనుచు లేడనగ స్తంభమ్మున పుట్టియా - ప్రహ్లాదు గాచి యసురుణ్ణిద్రుంచి
చించి యాతని పేగు జందెముగ వేసుకొను - ప్రహ్లాదవరద మము కరుణించరే

వామనుడవై పుట్టి వసతి మూడడుగులు - కారణమ్ముగ వచ్చి దానమడిగి
ముజ్జగంబుల మూడు అడుగులను మోపిన - వామనావతార మముకరుణించరే

జమదగ్ని రాముడై యిలమీద క్షత్రువుల - ఇరవై యొక్కమారు క్రమముమీర
అసురులను ద్రుంచియో భూసురుల రక్షించు - రామావతార మమురక్షించరే

దశరథరాముడై దశకంఠు దునుమాడి - శరణన్న భీషణుకు అభయమిచ్చి
అసురులను ద్రుంచి యా సురులరక్షించినా - దశరథరామ మముకరుణించరే

బలభద్రమూర్తివై హస్తినాపురమందు - వానిగర్వామణచి క్షేమమ్ముగనా
వసుధలో మీకీర్తి వర్ణింపవచ్చునా - బలభద్రమూర్తి మము కరుణించరే

బుద్ధావతారమున బుద్ధులూచెరచియూ - మద్దులగూల్చినా ముద్దుకృష్ణా
సద్దుచేయగ మీకు సాట్టియెవ్వరులేరు - బౌద్ధావతార మము కరుణించరే

ఆశతో మిమునమ్మి అంబరీషుడు తాను - అచ్యుతా శరణన్న అడ్డుపడుచు
ఆ పాపములుబాపి అక్షయస్వర్గములు - వారి కిచ్చిన భంగి కరుణించరే

క్రూరుడైనట్టి యా ఘంటాసురుడు తాను - హరినామ కీర్తనల విననేరకా
కర్ణముల గంటలూ కట్టుకొని తిరగగా - హృదయాన ఉదయించి కరుణించరే

అతి క్రూరుడైనట్టి ఆ యజామిళుడు - అంత్యకాలమందె మిము తలచినా
ఆ పాపములు బాపి అక్షయాస్వర్గములు - వానికిచ్చిన భంగి కరుణించరే

అట్టి యా కంసుడూ పురిటిళ్లకును వచ్చి - ఎత్తి యా మాయను యెగురవేయా
ఆ పాపములుబాపి మీ చేతిలో చావు - వాని కిచ్చిన భంగి కరుణించరే

అట్టి యా పూతకి పట్టి వాడలకొచ్చి - అడ్డాల వేసుకొని పాలివ్వగా
ఆ పాపములుబాపి మీ చేతిలో చావు - దాని కిచ్చిన భంగి కరుణించరే

బాలత్వమున మీరు పారాడుచుండగా - మాయ శకటాసురుడు బండిరూపై
పై బార బలమెరిగి పాదమున తన్నియు - వాని కిచ్చినభంగి కరుణించరే

అట్టి తృణావర్తుడట్లు ఎత్తుకపోవ - ఇరవైన బాహులకు బరువుతోచి
ఎగురుతూనేవుండి వాని హరియించుచూ - వాని కాచిన భంగి కరుణించరే

శబరి యెంగిలి పండ్లు దాచివుంచి భక్తి - పెట్టెనే మీ కింత ప్రేమమీర
ఆరగించి మీరు అభయమ్ము లిచ్చియు - దాని కాచినభంగి కరుణించరే

అట్టి కుచేలుడు ఆలి చెప్పగవచ్చి - ప్రియము చేసి మీకు అటుకు లొసగ
ఆరగించీ మీరు అభయమ్ము లిచ్చియూ - వాని కాచిన భంగి కరుణించరే

అవిటికాళ్ళ కుబ్జ అగరు గంధముతీసి - ప్రియముచేసి మీకు అర్పించగా
అందుకొనుచూ మీరు దాని తిన్నగదీసి - దాని కాచినభంగి కరుణించరే

# శ్రీల వారాణికపు పాటలు

పాపదుశ్శాసనుడు పడతి ద్రౌపదిదేవి - సభలోను వలువలు విప్పదొడగ
అన్యాయ పందెములు అతివకేశీ మీరు - దాని కాచినభంగి కరుణించరే

చర్మములు వదులాయె శల్యములు దిగజారె - కావరే మమ్మిపుడు కమలనాథ
మీమీద భక్తిని నిల్వనివ్వదు బాధ - నిలవలేనని మొర్ర పెట్టసాగె

అని మొఱలు పెట్టగా ఆదిదేవుడు తాను - గజరాజు దైన్యముకు కరుణించెను
తన శంఖు చక్ర గద పద్మమ్ము తీసుకొని - కదలె గరుత్మన్నెక్కి కమలాక్షితో

నడచి యిరుగడలాను నరలోకములవారు - తుంబురులు నారదులు భక్తజనులు
ముల్లోకములవారు మురవైరి కొలువగా - కొలను దాపుకు వచ్చి కోమరు మిగుల

హరికి కోపం వచ్చి మొసలి కంఠం మీద - అటు మీద వేసెను చక్రమ్ముతో

గంధర్వుడను పేరు హూహూ వినుమీదేవ - చంచలమ్ముగ బుద్ధి తిరుగూటతో
మీరాకకే ఎదురు వున్నవసరమ్మునా - శాపమ్ము మీచేత వీడెనాకు

ఇంద్రద్రుమ్నుడు పేరు దేవదేవా వినుము - అగస్త్య ముని శాప మిచ్చె నాకు
మీరాకకే ఎదురు వున్నవసరమ్మునా - శాపమ్ము మీచేత వీడెనాకు

రెండు శాపాలనీ ఆదిదేవుడు నవ్వి - శ్రీ లక్ష్మితోకూడ శ్రీ విష్ణుడూ
మూడు లోకములవా రెల్లరూ చూడగా - వారికి వైకుంఠ మిచ్చినారు

మూడులోకములవా రెల్లరూచూడగా - కదలె గరుత్మన్నెక్కి కమలాక్షితో
ముల్లోకములవారు మురవైరిచూడగా - పుష్పవర్షము గురిసె ఒప్పుమీర

గజేంద్రమోక్షమను కవిత్వమునుగొని - వసుధలో ఈపాట వర్ణించినా
ఆయురారోగ్యములు ఐశ్వర్యమిచ్చునే - వైకుంఠమిచ్చునే వల్లభుండు.